teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 332 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 21 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ‘5


Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## దేశంలో ఏడుగురు న్యాయమూర్తుల బదిలీలు

### సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు మేరకు ఉత్తర్వులు జారీ

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక హైకోర్టుల 7 గురు న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కాసోజు సురేందర్ మద్రాస్ హైకోర్టుకు జస్టిస్ పెరుగు శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంభజడల మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు అయిన హేమంత్ చందన్ గౌడ్ మద్రాస్ హై కోర్టుకు, క్రిష్ణన్ నటరాజన్‌ను కేరళకు, సంజయ్ గౌడను గుజరాత్‌కు, దీక్షిత్ క్రిష్ణ శ్రీపాద్‌ను ఒరిస్సా హైకోర్టుకు ట్రాన్స్ఫర్ చేశారు.





## 15 ఏళ్లుగా తప్పుదోవ పట్టించారని

# హైకోర్టు ఆగ్రహం

30 లక్షల జరిమానా చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు

బీఆర్ఎస్ నేత పౌరసత్వం పై రాష్ట్ర హై కోర్టు సంచలన తీర్పు

మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని భారత పౌరుడు కాదు

జర్మన్ పౌరుడు అని తేల్చి చెప్పిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయరంగ వ్యవహారాల మాజీ ప్రభుత్వ సలహాదారు చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై హైకోర్టులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు గతంలో

మిగతా 2 లో

## దేశంలో భూభారతి చట్టం

# రోల్ మోడల్

### సర్వే మ్యాప్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చట్టాన్ని చేశాం

6000 మంది సర్వేయర్లను నియమించబోతున్నాం

గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తాం

ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



రంగారెడ్డి, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రం శాస్త్ర గార్డెన్ లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం -2025 పై

మిగతా 2 లో



## కేటీఆర్‌కు హైకోర్టులో

# భారీ ఊరట

నమోదైన కేసును కొట్టివేసిన ధర్మాసనం

ఈ మేరకు తుది తీర్పు వెలువరిచిన కోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును ధర్మాసనం సోమవారం కొట్టివేస్తూ తుది తీర్పును వెలువరించింది. అయితే, రూ.లక్షన్నర కోట్లతో చేపడుతోన్న మూసీ ప్రాజెక్ట్ దేశంలో అతిపెద్ద కుంభకోణం అంటూ ఉట్నూర్‌లో జరిగిన ఓ సభలో కేటీఆర్ ప్రస్తావించారు. దేశంలో రాబోయే ఎన్నికల కోసం కావలసిన నిధులను కాంగ్రెస్

మిగతా 2 లో

## మతోన్మాద మజ్లిస్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్ సపోర్టు చేస్తున్నాయ్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు

ఒక్క ఓటు కూడా మిస్ అవ్వకుండా చూడాలి

కార్పొరేటర్లకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం





## వక్ఫ్ ఆస్తులను సీఎం బహిర్గతం చేయాలి

వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లింలకు మేలు

బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

.. వివరాలు 2లో

## హైదరాబాద్ నగరంలో బ్యానర్ల కలకలం

ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటు వేయాలని వెలిసిన ఫ్లెక్సీలు

బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లకు ఫ్లెక్సీల ద్వారా సూచనలు




హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల వేళ నగరంలో బ్యానర్ల కలకలం రేపుతోంది. ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటు వేయాలని సోమవారం నగరంలోని పలు చోట్ల హిందువుల పేరుతో పలు చోట్ల ఫ్లెక్సీలు వెలిశాయి. హిందువులను కించపరిచే ఎంఐఎం పార్టీకి తొత్తులుగా వ్యవహరించవద్దని బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లకు సూచించారు. ఎంఐఎం అడుగులకు మడుగులొత్తే అధిష్టానం ముఖ్యమా, ఓట్లు వేసి గెలిపించిన హిందువులు ముఖ్యమా

మిగతా 2 లో



## ప్రపంచ సవాళ్లపై పౌరులు

# దృష్టి పెట్టాలి

నాణ్యమైన పాలన కోసం ప్రధాని పిలుపు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): పాలన నాణ్యత అనేది పథకాలు ప్రజలకు ఎంత లోతుగా చేరుతాయో, వాటి వాస్తవ ప్రభావం ఎలా ఉంటుందో దాని ఆధారంగానే నిర్ణయించబడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో 17వ పౌర సేవల దినోత్సవం సందర్భంగా పౌర సేవకులను ఉద్దేశించి నేడు ప్రసంగించిన మోదీ, వేగంగా మారుతున్న ఈ కాలంలో

మిగతా 2 లో

## హెలికాప్టర్లపై ఉన్న మోజు.. రైతులపై లేదు

కాంగ్రెస్ నేతలపై ధ్వజమెత్తిన హరీష్ రావు

పంట నష్టంపై పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం





హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): మంత్రులు హెలికాప్టర్లలో పోటీపడి తిరుగుతున్నారు తప్ప, రైతులకు ధైర్యం చెప్పడం లేదని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన పంట నష్టంపై మీడియాతో మాట్లాడుతూ

మిగతా 3 లో



## రాష్ట్ర మందు బాబులకు బిగ్ షాక్

మహానగరంలో మూడు రోజులు మద్యం దుకాణాల బంద్

.. వివరాలు 2లో

## మెడికల్ కాలేజీల మేనేజ్‌మెంట్స్‌తో మంత్రి దామోదర సమీక్షా

నాణ్యత ప్రమాణాలు, నిబంధనలు, ఫాకల్టీ అంశాలపై ఆరా



హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ప్రయివేట్ మెడికల్ కాలేజీల మేనేజ్‌మెంట్స్, డీన్స్, ప్రిన్సిపల్స్‌తో సచివాలయం వేదికగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సమీక్షా సమావేశం నిర్వహించారు. మెడికల్

మిగతా 3 లో



## సురక్షితమైన రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం

ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష

.. వివరాలు 3లో

## ఆత్మీయ భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం

తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ కర్తవ్యం

కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం

కార్యకర్తలకు ఎమ్మెల్సీ కవిత సూచనలు



ఖమ్మం, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి

మిగతా 3 లో

# సమాజాభివృద్ధిలో సామాజిక పరిశోధనలే కీలకం

- ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొఫెసర్స్ యం.క్రిష్టయ్య, జి. శ్రీనివాస్ రెడ్డి
- హెచ్ఓడి ప్రో. పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం
- మొదటి రోజు విజయవంతమైన రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం





హనుమకొండ కేయు, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభమైనది. కాగా ఈ కార్యక్రమంలో మొదటి రోజూ ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రొ. క్రిష్టయ్య మరియు రిటైర్డ్ ప్రొ. జి. శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వారు పరిశోదకులకు కీలక బోధన చేయడం జరిగింది.

కాగా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



### పరిశోధనలు చేసి పరిష్కార మార్గాలను అన్వేషించాలి
- రిటైర్డ్ ప్రొఫెసర్. యం. క్రిష్టయ్య

మొదటి రోజు రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమలో భాగంగా రిటైర్డ్ ప్రొ. క్రిష్టయ్య మాట్లాడుతూ సామాజిక శాస్త్ర పరిశోధనలో పరిశోధకులు సామాజిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు.



### సామాజిక సమస్యలకు పరిష్కారాలను అన్వేషించాలి
- రిటైర్డ్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మరో విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలో వాస్తవికతను ప్రతిబింబించాలని విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనానికి పూనుకోవాలని పరిశోధనలో వాస్తవికతను ప్రజల ముందు ఉంచాలని సామాజిక సమస్యలకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు.

## వక్ఫ్ ఆస్తులను సీఎం బహిర్గతం చేయాలి



హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు జరుగుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొందరు కావాలనే వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసలు హైదరాబాద్‌లోని పాతబస్తీలో ఉన్న వక్ఫ్ ఆస్తులను సీఎం రేవంత్ రెడ్డి బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ చట్టంపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు వక్ఫ్ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. పేద ముస్లింలకు న్యాయం జరగాలనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు తీసుకొచ్చారని అన్నారు. పేద ముస్లింలను దోచుకున్న ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు పలకడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పేద ముస్లింల అభ్యున్నతిని అడ్డుకోవడానికే వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. అక్రమంగా స్వాధీనం చేసుకున్న స్థలాలు, ఆస్తుల బండారం బయటపడుతుందనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కొల్లగొట్టిన వారంతా ఏకమై ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనల సాకారానికి ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు.

## హైదరాబాద్ నరంలో బ్యానర్ల కలకలం

మొదటి పేజీ తరువాయి

అని నిలదీశారు. మేలుకోండి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కార్పొరేటర్లారా! హిందువులకు అండగా నిలవాలంటే ఎంఐఎంకు మద్దతు ఇవ్వకండి. అంటూ హిందువుల పేరుతో బ్యానర్లు కట్టారు. కార్పొరేటర్‌కి విజ్ఞప్తి 15 నిమిషాలు సమయమిస్తే మమ్మల్ని చంపేస్తామన్న ఎంఐఎంకు ఓటు వేస్తే వచ్చే ఎన్నికల్లో మేం మీకు ఓటెయ్యం అని హిందువులు బ్యానర్లలో హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీ పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయలేదు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఎవరికీ సపోర్ట్ చేయవద్దని కార్పొరేటర్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలిచ్చారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో మొత్తం ఓట్లు 110 ఉన్నాయి. అందులో ఎంఐఎం పార్టీకి 49 ఓట్ల బలం ఉంది. కాంగ్రెస్ పార్టీకి 14 ఓట్లు, బీఆర్ఎస్ పార్టీకి 24 ఓట్లు ఉన్నాయి. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది ఉన్నారు. ఓట్ల ప్రకారం చూస్తే మజ్లిస్‌కు సపోర్టు ఎక్కువగా ఉంది. ఎన్నికల్లో గెలవాలని బీజేపీ సీరియస్‌గా ప్రచారం చేస్తోంది.




## దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్

మొదటి పేజీ తరువాయి



అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఇచ్చినా హామీలు అని అమలు చేస్తున్నాము. రైతులకు భరోసా ఇచ్చే విధంగా భూ భారతి చట్టం తెచ్చుము. ఆనాడు ధరణి పేరుతో భూములను అయోమయంలో చేసి ప్రజాలను ఇబ్బందులకు గురి చేశారు. అధికారుల దగ్గరకి ప్రజలు వెళ్లకుండా అధికారులే మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలను పరిష్కరిస్తారు. ఆనాడు భూ సమస్యల పైన దరఖాస్తులకు మీ సేవల దగ్గర డబ్బులు తీసుకోని చేసేవారు కానీ నేడు రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యల పరిష్కారం అవుతుంది. సర్వే మ్యాప్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకునే విదంగా చట్టాన్ని చేశాము. ప్రతి మండలముకు సర్వేయారు ఉండే విధంగా 6000 మంది సర్వేయర్లు నూ నియమించబోతున్నము. ఆనాడు వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు కానీ ఈనాడు గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తము. ఆధార్ లాగానే భూ దారును తీసుకొస్తానుమూ. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇచ్చిన భూములను కాపాడుతాము. కౌలు ధారులకు కూడా న్యాయమా చేస్తాము. 2020 చట్టంలో సాద బైనముకు చేర్చలేదు. కానీ ఈనాడు ఆ సమస్యను నేడు పరిష్కారం చేస్తునమన్నారు. ఆనాడు అధికారులు తప్పు చేస్తే ఎవ్వరూ పట్టించుకోలేదు. కానీ నేడు అధికారులు తప్పు చేస్తే భూ భారతి చట్టం పై ప్రజలు పిర్యాదు చేసుకునే అవకాశం ఇచ్చాము. సీసీ లో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు గ్రామానికి వచ్చి సమస్య పరిష్కారం చేస్తాము. గత ప్రభుత్వము హయాంలో భూమీ లేకున్నా రైతూ బంధు కోసం పట్టదారు పాస్ బుక్కులు తీసుకున్నారు. కానీ ప్రతి ఏడాది డిసెంబర్ లో రికార్డులు గ్రామ పంచాయతిల వద్ద భద్ర పరుస్తామన్నారు. భూ భారతి చట్టం ని ప్రజలలో కి తీసుకెళ్లే విధంగా రెవెన్యూ అధికారులు పని చేయాలి. ఆనాడు 2020 తెచ్చిన చట్టము గత పాలకుల కోసం తెచ్చారు. ఈ నాడు ప్రజలు కోసం తెచ్చిన చట్టం భూ భారతి చట్టము. ఇందిరమ్మ ప్రభుత్వం లో ప్రజలకి న్యాయం చేస్తాము. అధికారులు తప్పు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రజల పిర్యాదు కోసం ప్రతి తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు లకోసం ప్రత్యేక%శీ%గా కౌంటర్ లు ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్రాహీం పట్నం ప్రాంతంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను ఈ చట్టము ద్వారా బయటకు తిస్తామని ఆయన అన్నారు. అందరికీ ఉపయోగపడేలా భూ భారతి చట్టం తీసుకొచ్చాం, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుంది. రైతులకు తమ భూముల విషయంలో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా, జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతిని తీసుకొచ్చాం. ధరణిలో ప్రజా సమస్యల పరిష్కారం కాలేదని, ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూ భారతి-2025 చట్టాన్ని అందుబాటులోకి తెచ్చాం. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేది. గతంలో ప్రభుత్వ స్థలాలతో పాటు పార్ట్-బి లో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ధరణి ఇబ్బందులను గుర్తించి తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి చర్యలు చేపట్టినట్లు అయన పేర్కొన్నారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించామన్నారు.

## సురక్షితమైన రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సురక్షితమైన రహదారుల నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్అండ్‌బీ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ఏఎం రోడ్లు, జాతీయ రహదారుల అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్డు పైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా %నూవీ్రాష్టుంవ-×% కింద 5,189 కిమీ రహదారులు గుర్తించి, డిటైల్డ్ ఎస్టిమేట్లు తక్షణమే సిద్ధం చేయాలని కన్సల్టెంట్లను మంత్రి ఆదేశించారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులు త్వరితగతిన చేపట్టాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక జాతీయ రహదారి 2025-26 వార్షిక ప్లాన్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన అనంతరం హెచ్ఏఎం రహదారులపై సమగ్ర సమీక్ష చేసి క్యాబినెట్ ఆమోదం అనంతరం పనులు ప్రారంబిస్తామని తెలిపారు. "పాట్ హెూల్స్ లేని, సురక్షితమైన రహదారులు, గ్రామీణ- నగర ప్రాంతాల అనుసంధానమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కోమటి రెడ్డి అన్నారు.

## 15 ఏళ్లుగా తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన తీర్పుపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు రమేశ్ భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడు అని తెలంగాణ హైకోర్టు తేల్చి చెప్పింది. తప్పుడు పత్రాలతో అధికారులు, న్యాయస్థానాలను 15 ఏళ్ల పాటు తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అదేవిధంగా చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. అందులో భాగంగా రూ. 30 లక్షల జరిమానా చెల్లించాలని చెన్నమనేని రమేశ్‌ను హైకోర్టు ఆదేశించింది. రూ. 30 లక్షల్లో పిటిషనర్ ఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి 5 లక్షలు చెల్లించాలని గతంలోనే ఆదేశించారు. కోర్టు తీర్పు పైన అప్పీల్ చేయకుండా తప్పు ఒప్పుకుని రూ. 30 లక్షలు చెన్నమనేని రమేశ్ చెల్లించారు. సోమవారం హైకోర్టు జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి బెంచ్ సమక్షంలో ఆది శ్రీనివాస్ కు రూ.25 లక్షల DDని చెన్నమనేని రమేశ్ తరపు న్యాయవాది అందజేశారు.

## కేటీఆర్ కు హైకోర్టులో భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి



మూసీ ప్రాజెక్టును రిజర్వ్ బ్యాంక్ లా వాడుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలోనే కేటీఆర్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఉట్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా కేటీఆర్ మాట్లాడారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించేలా నిరాధారమైన ఆరోపణలు చేసిన కేటీఆర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఉట్నూరు పోలీసులు కేటీఆర్‌పై BNS సెక్షన్లు 352, 353(2), 356(2) కింద కేసు నమోదు చేశారు. కాగా, తాజాగా ఆ కేసులో వాదోపవాదాలు విన్న హైకోర్టు ధర్మాసనం కేటీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ సోమవారం తుది తీర్పును వెలువరించింది.

## మతోన్మాద మజ్లిస్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్ సపోర్టు చేస్తున్నాయ్



హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలో మతోన్మాద మజ్లిస్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సపోర్టు చేస్తున్నాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలో చేశారు. సోమవారం ఆయన నాంపల్లి పార్టీ కార్యాయంలో బీజేపీ కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు తో పాటు మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రా రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికపై మరోసారి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఒక్క ఓటు కూడా మిస్ అవ్వకుండా చూడాలని కార్పొరేటర్లకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ క్రాస్ ఓటింగ్ అవకాశాలపై చర్చించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికకు దూరంగా ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కామెంట్ చేశారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయలేదని ఎద్దేవా చేశారు. బీజేపీని ఓడించేందుకు ఆ రెండు పార్టీలు కలిసి పని చేస్తూ మతోన్మాద మజ్లిస్‌కు సపోర్టు చేస్తున్నారని ఆక్షేపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కార్పొరేటర్లను ఓటు వేయనివ్వకుండా బీఆర్ఎస్ బెదిరిస్తోందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ఓటేసి గెలిపించిన ప్రజలను అవమానించడమేనని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

### రైతులకు తీరని నష్టం

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ పాటు బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఆ పథకాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. అకాల వర్షాలతో రైతులకు భారీగా పంట నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రీమియం కడతామని గతంలో కాంగ్రెస్ సర్కార్ హామీ ఇచ్చి మరిచిందని ఇప్పుడు అసలుకే ఎసరు వచ్చేసరికి ప్రభుత్వం వారిని గాలికొదిలేసిందని కామెంట్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో ఫసల్ బీమాను అమలు చేయాలని కిషన్ రెడ్డి సూచించారు.

## రాష్ట్ర మందుబాబులకు బిగ్ షాక్



హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మందుబాబులకు బిగ్ షాక్. హైదరాబాద్ మహానగరంలో ఏకంగా మూడు రోజులపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. ఈ నెలలో ఇప్పటికే చాలా సార్లు వైన్స్ బంద్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఏకంగా వరుసగా మూడు రోజుల పాటు హైదరాబాద్ మహానగరంలో మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నాయి. దీంతో హైదరాబాద్ నగరంలో కోడ్ అమలులోకి వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో సోమవారం నుంచి మూడు రోజులపాటు అంటే ఏప్రిల్ 23వ తేదీ వరకు మద్యం దుకాణాలు మూతపడతాయి. సోమవారం సాయంత్రం 4:00 నుంచి ఈ బంద్ కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 23వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ క్లోజ్ చేస్తారు. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీసులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అంతేకాదు కౌంటింగ్ జరిగే 25వ తేదీన కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఇలా వరుసగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడుతున్న నేపథ్యంలో మందుబాబులు ఇప్పుడే మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో సోమవారం ఉదయం నుంచి మద్యం దుకాణాల వద్ద రష్ ఎక్కువగా ఉంది. కాగా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం పార్టీ గెలుస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ( Congress ) మద్దతుతో తమ అభ్యర్థిని గెలిపించుకునే దిశగా అడుగులు వేస్తుందని అంటున్నారు.

## ప్రపంచ సవాళ్లపై పౌరులు దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ సవాళ్లను నిశితంగా గమనించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆహారం, నీరు మరియు ఇంధన భద్రత ఇప్పటికీ పెద్ద సవాలుగానే ఉందని, ముఖ్యంగా ప్రపంచ దక్షిణాదికి ఇది పెద్ద సవాలుగా ఉందని ఆయన అన్నారు. ఇంధన భద్రత, స్వచ్ఛమైన శక్తి, క్రీడలలో పురోగతి మరియు అంతరిక్ష పరిశోధనలో సాధించిన విజయాలు వంటి రాబోయే సంవత్సరాల్లో భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాలను ప్రధాన మంత్రి వివరించారు. భారతదేశం ఇప్పుడు కేవలం వృద్ధికి మాత్రమే కాకుండా పాలన, పారదర్శకత మరియు ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి కూడా గుర్తింపు పొందిందని ప్రధానమంత్రి మోదీ వ్యాఖ్యానించారు. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వీలైనంత త్వరగా మారేలా చూసుకోవడం పౌర సేవకులపై ఉన్న అపారమైన బాధ్యతను నొక్కి చెబుతూ, ఈ కీలక లక్ష్యాన్ని సాధించడంలో ఎలాంటి జాప్యాలను నివారించాలని ప్రధానమంత్రి వారిని కోరారు. పౌర సేవకులను ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ, గత 10 నుండి 11 సంవత్సరాల విజయాలు అభివృద్ధి చెందిన భారతదేశానికి బలమైన పునాది వేశాయని అన్నారు. అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో సమిష్టి కృషి మరియు దృఢ సంకల్పం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కిచెప్పారు. ఈ ఉమ్మడి దార్శనికత కోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ, ప్రతి క్షణం అవిశ్రాంతంగా పనిచేయాలని శ్రీ మోదీ కోరారు. గత పదేళ్లలో భారతదేశం క్రమంగా వచ్చే మార్పులను దాటి ప్రభావవంతమైన పరివర్తనను సాధించిందని ప్రధానమంత్రి అన్నారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం గురించి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆరోగ్యం, సామాజిక అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాల కీలక సూచికలలో అపూర్వమైన మార్పులు కనిపిస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంగా, జిల్లాల సమగ్ర అభివృద్ధి, ఆకాంక్షాత్మక బ్లాక్‌ల కార్యక్రమం మరియు ఆవిష్కరణ విభాగాలలో ప్రజా పరిపాలనలో అత్యుత్తమ ప్రతిభకు ప్రధానమంత్రి అవార్డులను శ్రీ మోదీ పౌర సేవకులకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన రెండు ఈబుక్‌లను కూడా విడుదల చేశారు. మా ప్రతినిధి కొంతమంది అవార్డు గ్రహీతలతో మాట్లాడారు.

# హెలికాప్టర్లపై ఉన్న మోజు.. రైతులపై లేదు

మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్ నేతలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా హరీష్ రావు రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, వానాకాలం రైతుబంధు 8వేల కోట్లు ఇవ్వకపోగా యాసంగి రైతుబంధు 5వేల కోట్లు మొత్తం 13 వేల కోట్లు ఇవ్వలేదని అన్నారు. రైతు రుణమాఫీ అయ్యింది 45 శాతం అయితే కానిది 55 శాతం అని, అది కూడా పూర్తిగా ఇవ్వలేదని ఆరోపించారు. అంతేగాక ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాల వల్ల అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయని, అయినా ప్రభుత్వంలో స్పందన లేదని, నాయకులు ఉలుకు పలుకు లేకుండా ఉన్నారని మండిపడ్డారు. మంత్రులు అధికారులతో వెళ్లి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు భరోసా ఇవ్వాలి కానీ, మంత్రులు హెలికాప్టర్లలో పోటిపడి తిరుగుతున్నారు తప్ప, ఒక్కరు కూడా రైతులకు ధైర్యం చెప్పడం లేదని దుయ్యబట్టారు. ఒకవైపు ప్రకృతి కరునించకపోగా మరోవైపు రేవంత్ రెడ్డి వికృత చేష్టల వల్ల కూడా పంటలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. నీళ్లు సరిగ్గా రాక కొంత అయితే కరెంట్ సరిగ్గా లేక కొంత మేర పంటనష్టం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాల వల్ల దాదాపు 13 జిల్లాల్లో పంటనష్టం జరిగిందని, కానీ ఇవేమి పట్టనట్టు ముఖ్యమంత్రి జపాన్ లో తిరుగుతుంటే మంత్రులేమో రైతులంటే పట్టింపు లేకుండా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పంట పెట్టుబడి సమయంలో ఇవ్వాల్సిన రైతుబంధు పంట కోసే సమయం దాటి పోతున్న రైతులకు అందలేదని అన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం స్పందించి నష్టపోయిన పంటను అంచనా వేసి ఎకరానికి 20 వేల రూపాయలు పంట నష్టానికి అందించి రైతులను ఆదుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ఆత్మీయ భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం

మొదటి పేజీ తరువాయి

తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటున్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఏమరపాటుగా ఉంటే కచ్చితంగా తెలంగాణను కాంగ్రెస్ ఆగం చేస్తుందని అన్నారు.

# మెడికల్ కాలేజీల మేనేజ్‌మెంట్స్ తో మంత్రి దామోదర సమీక్షా

మొదటి పేజీ తరువాయి

ఎడ్యుకేషన్ నాణ్యత ప్రమాణాలు, ఎన్ఎంసీ నిబంధనలు, ఫాకల్టీ, అటెండెన్స్, ఫీజులు, తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ డాక్టర్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు ఉంది. ప్రపంచంలోని ఎన్నో ప్రఖ్యాత మెడికల్ ఇనిస్టిట్యూట్స్‌ను ఇక్కడ చదువుకున్న డాక్టర్లు లీడ్ చేస్తున్నారు. ఇక్కడి వైద్య విద్య ప్రమాణాల వల్లే అది సాధ్యమైంది. ప్రయివేట్ మెడికల్ కాలేజీల్లో ఘోస్ట్ ఫాకల్టీని పెట్టి నడిపిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ పద్ధతి మంచిది కాదు. ఇలాంటి చర్యలు వల్ల వైద్య విద్య ప్రమాణాలు దిగజారుతాయి. వైద్య విద్యలో నాణ్యత ప్రమాణాలు తగ్గితే ప్రజల ప్రాణాలకే ముప్పు ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. నాణ్యత ప్రమాణాలు పాటించని కాలేజీల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. మెడికల్ స్టూడెంట్స్‌కు స్టైఫండ్స్ చెల్లించే విషయంలో కొన్ని కాలేజీలపై వరసగా ఫిర్యాదులు వస్తున్నాయని పిల్లలకు ఇచ్చే స్టైఫండ్ విషయంలో రాజీ పడొద్దని సూచించారు. అది వాళ్ల చదువులపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని చెప్పారు. పిల్లలకు కచ్చితంగా స్టైఫండ్ చెల్లించాలని ఆదేశించారు. కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్‌లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అదనపు ఫీజుల కోసం స్టూడెంట్స్‌ను ఇబ్బంది పెట్టినా, అడ్వాన్స్‌గా ఫీజులు కట్టాలని ఒత్తిడి చేసినా ఉపేక్షించేది లేదని అన్నారు. ఎన్ఎంసీ నిబంధనల విషయంలో కాలేజీలు లేవనెత్తిన సమస్యలను, ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# నివాళులర్పించిన సోదా రామకృష్ణ



పరకాల, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల అన్న స్వామి పసుల సాంబయ్య ఈరోజు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, నాయకులు కొయ్యడ చందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**ప్రతి ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందజేస్తుంది.**

**మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్.**

**వనపర్తి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి.**



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్21(తీన్మార్ న్యూస్) : తడిసిన ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క రైతు దగ్గర కొనుగోలు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.వనపర్తి జిల్లా కొత్తకోట,మదనాపురం మండలం కనిమెట్ట మరియు కొన్నూర్ పలు గ్రామాలలో అకాల వర్షానికి నష్టపోయిన వరి ధాన్యం కల్లాలు మరియు వరి పొలాలను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సూచన మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి నష్టపోయిన పంట పొలాలను కొత్తకోట,మదనాపురం మండలాల వ్యవసాయ అధికారులతో కలిసి పంట పొలాలను,కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారంతో ప్రభుత్వం ఆదుకుంటుందని చెల్లిస్తుందని వారు అన్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను సర్వే చేయించి నష్టపోయిన రైతుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం రైతులు ఎవరు కూడా ఆ ధైర్య పడద్దని అన్నదాతలను అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి ఆదుకుంటామని పంట నష్టపరిహారం ఇప్పించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్,మండల కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు రావుల కరుణాకర్ రెడ్డి,గోకరయ్య నాయుడు,యాదగిరి, కోటీశ్వర్ రెడ్డి,వెంకటయ్య,నాగేశ్వర్ రెడ్డి,పెంటన్న,శ్రీనివాసులు,సాయిల్ గౌడ్, హరినాథ్ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**రాళ్ల కృష్ణయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు,ఘన్ పూర్**



ఖిల్లా ఘనపురం ఏప్రిల్ 21 తీన్మార్ న్యూస్: ఈ నెల 27వ తేదీన, వరంగల్ లోని, ఎల్కతుర్తి వద్ద నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఖిల్లా ఘనపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ లో ఈనెల 27న(ఆదివారం) నిర్వహించనున్న, బిఆర్ఎస్ రజతోత్సవ ఆవిర్భవ సభను విజయవంతం చేయ్యాలని ఆర్.కృష్ణయ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వరంలో, వనపర్తి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సూచన మేరకు, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. 24 సంవత్సరాల క్రితం స్థాపించిన బిఆర్ఎస్ 24 వసంతాలు పూర్తి చేసుకొని, 25 వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా, బిఆర్ఎస్ వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు, ప్రతి ఇంటి నుండి ఒక్కరు తప్పకుండ రావాలని, లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని అన్నారు. ఘనపూర్ మండలం లో, మొదట బిఆర్ఎస్ ఉద్యమం నలుగురితో మొదలు అయి, నేడు గ్రామాల్లో మండల వారీగా, జిల్లాస్థాయి వరకు ప్రతి కార్యకర్త సైనికుల పని చేస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ మొదటి వార్షికోత్సవ సభ నల్గొండ లో పెట్టి సూపర్ సక్సెస్ అయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థుల పాత్ర ప్రత్యేక స్థానం ఉందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారు అని గుర్తు చేశారు. అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే, పోరాటం మరో స్థాయికి చేరుకుందన్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కెసిఆర్ తెలంగాణ సాధించు వచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. మనస్పర్ధలు లేకుండా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల పని చేయ్యాలని, మీ వెంటే ఉంటామని చెప్పారు. ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే బిఆర్ఎస్ మండల కమిటీకి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి, మండల పరిధిలో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయ్యాలని ఖిల్లా ఘనపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాళ్ల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# వేసవికాలం కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

**గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ**

**విద్యార్థి విద్యార్థినులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**



మహబూబ్నగర్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట్ మండలం లోని మూసాపేట్ జెడ్పిహెచ్ఎస్ నిజాలాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఈరోజు వేసవికాల ఉచిత కరాటే శిక్షణ శిబిరాలను ప్రారంభించిన మండల ఎంఈఓ రాజేశ్వర్ రెడ్డి మరియు నిజాలాపూర్ హెచ్ఎం మహమ్మద్ ఫయాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు వారు మాట్లాడుతూ వేసవి కాల వృధా చేయకుండా ఈ ఉచిత కరాటే శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు దీని ద్వారా విద్యార్థులకు శారీరక మానసిక ధృవత్వం ఉంటుందని తమకు తామేం ఆత్మరక్షణ ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణా శిబిరాలు గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సీనియర్ కరాటే మాస్టర్ ఎండి రఫీ ఉల్లా ఖాద్రీ సారిధ్యంలో ఈ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ మరియు మాస్టర్స్ ఫెరోస్ ఇంతియాజ్ లు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల పాదయాత్రకు మద్దతు తెలిపిన ప్రజాసేన

**వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ.. బిసిఎ లో అమలు చేయాలని డిమాండ్**



ములుగు, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్ లను బిసి డి నుండి బిసిఎ లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపకులు దారం యువరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన ముదిరాజ్ ఆత్మగౌరవ పాదయాత్ర సోమవారం ములుగు పట్టణానికి చేరుకోగా తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ల న్యాయమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఆయనతో పాటు పాదయాత్రకు మద్దతు తెలిపిన వారిలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు, కాంగ్రెస్ నాయకులు బొచ్చు సమ్మయ్య, డి వై ఎఫ్ ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్ తదితరులు ఉన్నారు.

# గులాబీ దండై కదలాలి

**ఎల్కతుర్తి సభను విజయవంతం చేద్దాం**

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**






హనుమకొండ, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): 54వ డివిజన్ దబ్బాలు, పోచమ్మ కుంటలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో సోమవారం రోజున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ మహాసభకు తరలిరావాలని కోరారు. అనంతరం ముఖ్య నాయకులతో సమావేశమై సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 16 నెలల్లో నే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలు కాంగ్రెస్ ఇచ్చిందని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. డివిజన్లోని స్థానిక సమస్యలపై ప్రజల తరఫున ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుదాం అని పిలుపునిచ్చారు కందికొండ వేణు, పైడిపాల అశోక్, కేశోజు వినయ్, షాతిరి భిక్షపతి, కేశోజు ప్రణయ్, సీత రమేష్, బజ్జూరి శ్రీను, షాతిరి సదానందం, పైడిపాల శ్రీను,పెరుగు రవి, గొడ్డేటి రవి ,జ్యోతి, అరుణలు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం

**రజితోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**ఖాసీందేవ్ పేట గ్రామం నుండి కార్యకర్తలు భారీగా తరలి రావాలి**

**సానికొమ్ము రమేష్ రెడ్డి మండల అధ్యక్షుడు**



ములుగు, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం ములుగు మండలంలోని ఖాసీందేవ్ పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి హాజరై ఈనెల 27న జరగబోయే భారీ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలతో కలిసి రజితోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాసీందేవ్ పేట, రామయ్యపల్లి, రాంనగర్ తండా, గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతిపై విచారణ జరిపించాలి

**బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల**



ములుగు, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతిపై విచారణ జరిపించి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ములుగు ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి నిర్వహణపై ఇప్పటికే అనేక విమర్శలు ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. పసికందు మృతిపై తక్షణమే విచారణ చేసి వైద్య సేవలో నిర్లక్ష్యం, జాప్యం వహించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ఆమె కోరారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండే ములుగు జిల్లా కలెక్టర్ నెలకు ఒకటి రెండు సార్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఉమర్, మండల సంయుక్త కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**శాయంపేట కేంద్రంలో భూభారతిపై అవగాహన సదస్సు**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరిధిలోని శాయంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్న ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం లోని మార్గదర్శకాలు, వాటి వివరాలను పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో సమాధానమిచ్చారు. అనంతరం ఈ అవగాహన సదస్సులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి పోర్టల్ తో ప్రజలకు రైతులకు మేలు జరగలేదని అన్నారు. ధరణి పోర్టల్ వలన రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారంలోకి వచ్చాక దాని స్థానంలో భారతి చట్టాన్ని తీసుకొస్తామని ఆనాడు ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీని వేశారని, దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో పర్యటించి సులువుగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన నాలుగు మండలాల్లో రైతులు, ప్రజలు అందించే సలహాలు సూచనలు భూభారతి చట్టంలో సవరించి పొందుపరిచే అవకాశం లభిస్తుందన్నారు. రైతులకు సులువుగా పట్టాలయ్యే విధంగా భూభారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు మండలాల్లో అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం ద్వారా అధికారులకు అవకాశం లభించిందన్నారు. 30 రోజులలో తహసిల్దార్ భూ సమస్యను పరిష్కరించకపోతే 31వ రోజు అధికారికంగా ఆ సమస్యకు పరిష్కారం లభించినట్లేనని అన్నారు. భూ అంశాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, ఆపై సీసీఎల్ఏ కు తెలియజేయవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి వరంగల్ లో సీసీఎల్ఏ ను ఏర్పాటు చేసే ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ అవగాహన సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రికార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు అప్పీల్ చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాలను కూడా ఆర్డీవో స్థాయిలో విచారణ చేసి పాసుబుక్కులు కల్పించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుందన్నారు. వారం పది రోజుల్లో ఆన్లైన్ ద్వారా రైతులు ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి**



ములుగు జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ

మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): జిల్లా ఉపాధి కార్యాలయ%శీ%, మహబూబాబాద్ ఆధ్వర్యంలో వి.వి.సి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఖమ్మం, కొత్తగూడెం, హైదరాబాద్ నందు గల బ్రాంచీలలో ఖాళీలను నింపుటకు అర్హత కల్గిన నిరుద్యోగ అభ్యర్థులకు సంబంధించిన రంగాలలో ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను కల్పించుటకు తేది 23.04.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమేటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఆటోమోటివ్ షోరూం/ పోస్ట్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, ఆటోమోటివ్ స్పేర్ పిక్కర్, టెలికాలర్, యాక్ససరీస్ ఎగ్జిక్యూటివ్‌లి పోస్టులలో 18-28 మధ్య వయసు కలిగి యుండి 10%ష్ట్ర%, ఇంటర్, డిగ్రీ విద్యార్హతతో ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, భోజనం మరియు వసతి కూడా కల్పించబడుతుందని శిక్షణ అనంతరం 100% ప్లేస్మెంట్ కల్పించబడుతుందని తెలిపారు. అర్హత ఆసక్తి కల్గిన వారు తేది: 23.04.2025న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం.25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్ , మహబూబాబాద్ అడ్రస్ నందు ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్లు / రెజ్యూం తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం : 7729992061, 9573903763 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిఎం అండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హాజరు పట్టికలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అంతేకాకుండా వేసవికాలం దృష్ట్యా ప్రతి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్ కార్నర్ లను ఏర్పాటు చేసి వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాల్సిందిగా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీల నమోదును సకాలంలో చేయాలని, వ్యాధి నిరోధక టీకాలను 100% పూర్తి చేయించాలని, అసంక్రమణ వ్యాధులు స్క్రీనింగును పూర్తి చేసి క్రమం తప్పకుండా మందులను వాడించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాగర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మేరీ ఎంపిహెచ్ఈఓ నరేష్ సూపర్వైజర్లు చక్రి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజులు విడుదల చేయాలని డివైఎఫ్ఐ ధర్నా




హనుమకొండ, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజులను వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి. తిరుపతిలి డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ట్యూషన్ ఫీజులను విడుదల చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి, కిషోర్ మాట్లాడారు. నిరుపేద విద్యార్థులకు ఇంటర్ లో ప్రైవేట్ కళాశాలలో ప్రవేశం కల్పించిన ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుంచి బోధన ఫీజులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు కాలేజీ యాజమాన్యం చదువు చెప్పలేనని చేతులెత్తేయడంతో విద్యార్థులు నష్టపోతారని పెండింగ్లో ఉన్న ఫీజులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ప్రైవేట్ కాలేజీలు ఫీజులకు ఆశపడి విద్యార్థులను చేర్పించుకొని ఫీజులు రాకుంటే చదువు చెప్పమని ఎక్కడికన్నా వెళ్లండి అని చెప్పి విద్యార్థులను మోసం చేయడం సరైంది కాదని, చదువు చెప్పడం సాధ్యం కానప్పుడు విద్యార్థులు ఎందుకు చేర్చుకోవాలని, అలాంటప్పుడు ప్రైవేటు కాలేజీలో కార్పొరేట్ ప్రవేశాల నుంచి వైదొలగాలని, ఫీజులు వస్తే ఒకలా ఫీజులు ఆలస్యమైతే మరోలా వ్యవహరించడం బాధ్యత రాహిత్యమని, ప్రభుత్వం ఇచ్చే ఫీజు కంటే ఇంకా అదనంగా ఫీజులు వసూలు చేసి విద్యార్థుల దోచుకున్నది, కాకుండా ప్రభుత్వ నుంచి వచ్చే ఫీజు విడుదల కాకపోవడంతో దాదాపు 100 మంది విద్యార్థులు భవిష్యత్తు ఆగమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే ఫీజు విడుదల చేయాలని, విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు కాలేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.అమూల్య, పీ.రుచిత, యు. మేఘన, పి.స్వాతి, జె.నవ్య, జి.వైష్ణవి, పి.శ్రీజ ,ఏ.నాగిని, బి. తేజస్విని, యం.పుష్ప, పి. తేజస్విని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చెరువులను చరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్వో కు వినతి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**



కాటారం, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): చెరువులను చరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలనిడివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కాటారం మండల పరిధిలోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905ని ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు చెరువులను చేరబడుతున్నారని సుమారు ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారు అని దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని కాటారం పరిధిలోని పోతులవాయ్ శివారులోని నల్ల గుంట, విలాసాగారం శంకరంపల్లి, దేవరంపల్లి, పరికిపల్లి చెరువులలో ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కులపై సమగ్ర విచారణ జరిపి చెరువుల పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించి మట్టిని దోచుకుంటున్న వారిపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కాటారం తహసిల్దార్ కి ఇచ్చిన వినతి పత్రంలో తెలిపినట్లు ఆయన తెలియజేశారు. అధికారులు పట్టించుకోకపోతే చెరువుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి తిరుపతి, బొడ్డు కిషోర్ రజనీకాంత్, నరేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు గురువారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించడం తో పాటు ఈరోజు మూడు గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రి పాల్వంచలో మెడికల్ సూపరింటె%శీ%డెంట్ ఆదేశించిన సర్వీసులను చేయాలని ఆదేశించారు. మరియు కొత్తగూడెం త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి అతిగా మద్యం తాగి వాహన%శీ% నడుపుచుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా జరిమానా అతను చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగి 8 మంది వాహనములు నడుపుచుండగా వారిని పరీక్షించగా మద్యం తాగినట్టు రుజువు కాగా వారిని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించిన 8 మందికి జరిమానా విధించగా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై. జి.విజయ తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుందున కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ఒక్కరికి జరిమానా విధించారు.

# సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్, సబ్ కలెక్టర్లకు సన్మానం





జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు, కాటారం సబ్ కలెక్టర్ పుష్ప గుచ్చాలు అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇతర శాఖల అధికారులు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజా పరిపాలనలో ఉన్నత ప్రమాణాలను నిర్ధారించడమే కాకుండా, ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించడం, సమర్థవంతమైన పాలన అందించడమని తెలిపారు. 1947లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఈ దినోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా గుర్తుగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21వ తేదీన జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం జరుపుతారని ఆయన తెలిపారు. యువత సివిల్ సర్వీసెస్ వైపు. మొగ్గు చూపాలని, ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిట్ట చివరి లబ్ధిదారులకు చేరేలా మనందరం కృషి చేయాలని ఆయన సూచించారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని అదే ఉద్యోగి జీవితానికి ధన్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి షఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ప్రజాసంబంధ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారులకు తెలియజేసి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు రూపొందించిన ప్రజాసంబంధ కార్యక్రమమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి, త్వరితగతిన పరిష్కారం చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో సమస్యలు పరిష్కారం

**చట్టం పై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండంతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. 2014 సంవత్సరంలో సాదా బైన మా కోసం కానీ 2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి 30 వరకు ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ చేయాలి

## మే రెండో తేదీన అర్హుల జాబితా ప్రదర్శన

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ అధికారులు ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి ఎంపిక చేసే లబ్ధిదారులలో మహిళలు పేర్లను మాత్రమే అర్హులు జాబితాలో పెట్టాలని, వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వెరిఫికేషన్ అధికారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారం అందిస్తున్నట్లుగానే అర్బన్ ప్రాంతంలో వెరిఫికేషన్ అధికారులకు వార్డ్ ఆఫీసర్లు తోడ్పాటు అందించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం మే రెండవ తేదీన అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కేటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్ల వెరిఫికేషన్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దారులు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాటారంలో బస్టాండ్ బాధలు

- రోడ్లపై బారులు తీరుతున్న ప్రయాణికులు
- పలుమార్లు విన్నవించినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మౌలిక వసతులతో కూడిన బస్టాండ్ కు ప్రయాణికుల డిమాండ్



కాటారం, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్లో 5 మండలాల ప్రధాన కూడలిగా ఉన్న కాటారం కేంద్రంగా బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో బస్టాండ్ భూమి కబ్జా అయితే ప్రజాసంఘాల పోరాట ఫలితంగా ఆ బస్టాండ్ ప్లేస్ ని తిరిగి దక్కించుకోవడం జరిగింది. అయినా ప్రధాన వ్యాపార వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న కాటారం కేంద్రంలో బస్టాండు లేక ప్రజలు రోడ్లపై బారులు తీరుతూ అప్పుడప్పుడు లారీల యాక్సిడెంట్లకు గురయ్యే పరిస్థితి ఏర్పడతా ఉన్నది. మహిళలైతే తీవ్ర స్థాయిలో ఇబ్బందికి గురవుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి చేరిన పట్టి పట్టినట్లుగా వివరిస్తున్న వైనం కాటారం సబ్ డివిజన్లో ఉన్నది. బస్టాండ్ ఉంటే కనీసం మౌలిక వస్తువులతో పాటు ప్రజలు కూర్చోవడానికి వేసలు బాట్లు కలిగి ఉంటాయి, తద్వారా కొంతమందికి ఉపాధి కూడా లభిస్తుంది. ఏదేమైనా కాటారం కేంద్రంలో బస్టాండ్ ప్రజలకు ప్రయోజనకరంగా అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉంటుందని ఇప్పటివరకు నిర్లక్ష్యంగా కొనసాగిన బస్టాండ్ తీరుపై ఎంతోమంది ప్రజలు ప్రజాసంఘాల నాయకులు పార్టీల నాయకులు ఆస్థానం వ్యక్తం చేస్తున్నారని తక్షణమే అధికారులు బస్టాండ్ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకొని ప్రజల ఇక్కట్లను తీర్చాలని ఇటు ప్రజలు అటు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను నిర్వాహకులు, స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. గత సీజన్లో సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు వచ్చాయా అని రైతులను కలెక్టర్ అడుగగా వచ్చాయని రైతులు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫాంలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మిలతో కలిసి

డిఆర్డిఓ కౌసల్యా దేవి డిఇఓ జ్ఞానేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖల అధికారుల ఎంఈఓలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, కిచెన్, భోజనశాల, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తోందన్నారు. యూనిఫాంలో తయారీ ప్రక్రియ వేగవంతం చేసి మే 20 తేదీలోగా సిద్ధం చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఎం రేణుక, ఏవో రామచంద్రరావు ఎడిఎంసీ వహీదా, టీఎంసీ రమేష్ , సి ఓ లు ఆర్ పి లు,స్టచింగ్ ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే ఈ భూ భారతి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): వరంగల్ కలెక్టర్ డా. సత్య శారదతో కలసి భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గత ధరణి చట్టంతో రైతులు మోసపోయారని అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం %- =వఔశీతీస శీట =అస్త్రప్ట్రం: =ూ=%) పై అవగాహన సదస్సు నిర్వహించగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ధరణిలోని పొరపాట్లను సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండింతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ధరణిలో భూ సమస్యల పై దరఖాస్తులు చేసుకోవాలంటే 33 మాడ్యుల్స్ ఉండేవని, ప్రస్తుతం భూభారతి చట్టంలో కేవలం నాలుగు మాడ్యుల్స్ మాత్రమే ఉండి సులభతరమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. సాదాబైనామా వారసత్వ భూమి చేయుటకు 30 రోజుల కాలవ్యవధి ఉంటుందని 30 తర్వాత ఒక్కరోజు ఆలస్యమైన ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని, అందుకు అధికారులు జవాబుదారీతనం కలిగి ఉండేలా ఈ చట్టం రూపకల్పన చేయడమైనది అన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టం 2025ను పిపి టి ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై, వారి సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమములో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు


## ధాన్యం కొనుగోళ్ల పరిశీలన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లాలోని కొడకండ్ల మండల పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం కారణంగా ఏమైనా ధాన్యం తడిసిన ఎడల ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో రానున్న రోజుల్లో జిల్లాకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. అదే విధంగా ఎక్కువ రోజుల వరకు ధాన్యాన్ని కేంద్రాల్లోనే పెట్టుకోకుండా నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో ఆర్డీఓ వెంకన్న, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



జనగామ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో గోపీరామ్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ్మడపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన అర్జుల సుధాకర్ రెడ్డి, వెంకట రాం రెడ్డిలు, తమ 5 ఎకరాల 15 గుంటల భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం జారీ చేయుట కోరుతూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. పెద్దరాంచర్ల గ్రామం, జనగామ మండలానికి చెందిన ఏ సమత, తమది నిరుపేద కుటుంబం అని, సొంత ఇల్లు లేదని, అద్దెకు ఉంటూ కూలి పని చేసుకుంటున్నామని, గతంలో ప్రజాపాలనలో అభ్యర్థన పెట్టుకోవడం జరిగిందని, 300 గజాల ఖాళీ స్థలం ఉందని, ఈ మేరకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు మంజూరు చేయగలరని దరఖాస్తు చేసియున్నారు. వంగాలపల్లి గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన అరూరి స్వామి, తన ఎకరం భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని, ఆ భూమిపై హక్కు కల్పించి, పాస్ బుక్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు. చౌడారం గ్రామం, జనగామ మండలానికి చెందిన ముక్క ప్రభాకర్, సర్వే నంబర్ 128లో గల తమ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ఆపుట గురించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఛాగల్ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన ఆకుల ఎల్లమ్మ, తాను నిరుపేద కుటుంబానికి చెందిందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుట కోరుతూ అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (61) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేఅవుట్ ల క్రమబద్ధీకరణకు ఈ నెలాఖరు వరకు అవకాశం ఉందని, ప్రజలు దీని కింద అందించే 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియలో వేగం పెంచాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఈ నెల 24 వరకు చివరి గడువు కలదని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిసోర్స్ పర్సన్ దరఖాస్తులకు ఆహ్వానం

జనగామ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ఆసక్తి గల ప్రభుత్వ ఉపాధ్యాయుల నుండి DRP/MRPలు గా ఉపాధ్యాయులకు శిక్షణ అందించుటకు దరఖాస్తుల ఆహ్వానం, విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు,అందరికీ గుణాత్మక విద్యా సాధన కోసం, వివిధ సర్వేలలో పడిపోతున్న విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ శిక్షణ కోసం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో రిసోర్సు పర్సన్లుగా వ్యవహరించుటకు ఆసక్తిగల గెజిటెడ్ హెడ్మాస్టర్ ,స్కూల్ అసిస్టెంట్, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్లు , సెకండరీ గ్రేడ్ టీచర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఒక ప్రకటనలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 24 వతేది చివరి తేదీ. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపిక కమిటీ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 28వ తేదీ వరకు రిసోర్స్ పర్సన్ల ఎంపికలు పూర్తి చేస్తారు. జిల్లా స్థాయిలో 4 GHM,4 ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు, 36 మంది స్కూల్ అసిస్టెంట్ లు, 10 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు అలాగే మండల స్థాయిలో 8 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు అవసరమవుతారు. కావున ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు సూచించిన దరఖాస్తు ఫారం ద్వారా ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తులను మండల రిసోర్సు పర్సన్ల కోసం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో, జిల్లా రిసోర్స్ పర్సన్ల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించగలరు.

# భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మరియు పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా



అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చును కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు మరియు ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచెయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం గురించి తెలియకుంటే తెలుసుకోండి

## పిసిసి చీఫ్‌కు నిరంజన్ రెడ్డి హితవు



**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 21 :** తెలంగాణ ప్రజలకు ఎవరో వచ్చి వ్యవసాయం నేర్పించలేదని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. భారత్‌లోని దక్కన్ పీఠభూమి ప్రజలు, అందులోనూ తెలంగాణ ప్రజలే అందరికంటే ముందు తమ నైపుణ్యంతో వ్యవసాయం అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలను నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిది రాజకీయ అపరిపక్వత ప్రదర్శించడమే అని తెలిపారు. తెలియకుంటే తెలుసుకోవాలని, ఇది తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అని పేర్కొన్నారు. కానీ తన అజ్ఞానాన్ని సమాజం మీద రుద్దడం సంస్కార హీనత అని చెప్పారు. దానికి విష్ణు కుండినులు, శాతవాహనులు, ప్రధానంగా కాకతీయ రెడ్డి రాజులు , అటు-పిమ్మట అసఫ్ జాహీ పాలకులు పునాదులు వేసిందని చెప్పారు. వెయ్యేళ్ల క్రితం ఈ తెలంగాణ నేల వరి పండిన ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచానికి వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ నేర్పించింది తెలంగాణ అని స్పష్టం చేశారు. ప్రపంచపు భారీ నీటి పారుదల తొలి ప్రాజెక్టు కట్టింది తెలంగాణలో నిజాం సాగర్‌లో ఉన్నామని అన్నారు. ఇక్కడ ఉన్న వనరులు చూసి బతకడానికి అనేక మంది వలస వచ్చారని.. వలసవచ్చి వారి పద్ధతుల్లో వ్యవసాయం చేసి ఉండవచ్చని అన్నారు. ఆ విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదని.. కానీ వలస వచ్చినవాళ్లు వ్యవసాయం నేర్పారు అన్న మాటలు మాట్లాడటం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అని విమర్శించారు.

## తమిళనాట మారుతున్న సమీకరణాలు

### విజయ్ పార్టీ టివికె ఎన్‌డిఎలో చేరుతుందన్న ప్రచారం

**చెన్నై, ఏప్రిల్ 21:** తమిళనాట కాలుమోపేందుకు ఇప్పటికే అన్నా డిఎంకెతో జట్టుకట్టిన బిజెపి మరిన్ని అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఇటీవలేపార్టీ పెట్టిన నటుడు విజయ్‌ను కూడా బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార-ప్రతిపక్షాలు అధికారం కోసం వ్యూహాలు- ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఇక నటుడు విజయ్ కొత్త పార్టీ స్థాపించారు. టీవీకే (తమిళగ వెట్రి కళంగం) పార్టీ కూడా ఈసారి ఎన్నికల కదనరంగంలోకి దిగుతోంది. టీ-వీకే అధినేత విజయ్‌పై ఇటీవల అనేక కథనాలు వెలువడుతున్నాయి. సొంతంగా కాకుండా.. మరో పార్టీతో జత కట్టి ఎన్నికల్లోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. ఆ దిశగా చర్చలు కూడా సాగుతున్నట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. టీ-వీకే.. ఎన్డీఏ కూటమిలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల పొత్తులపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆ యాత్ర ముగిసిన తర్వాత.. ఏ పార్టీతో ముందుకు వెళ్తారన్నది తెలిసేది అప్పుడేనని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమిలో విజయ్ చేరితే.. దానికి విజయ్‌నే నాయకత్వం వహిస్తారని ఆ పార్టీ కార్యదర్శి ఆదవ్ అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటికే బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఒకవేళ విజయ్ కూడా కూటమిలో చేరితే.. ఆయనకు కీలక భూమిక పోషించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయనను ముందు పెట్టి.. అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తున్నట్లు- సమాచారం. మరీ.. ఏపీ కూటమి ఫార్ములా.. తమిళనాడులో కూడా వర్క్ అవుట్ అవుతుందో.. లేదో మరిన్ని రోజులు ఆగాల్సిందే. తమిళనాట అడుగు పెట్టాలంటే ఎపి తరహాలో పట్టున్న పార్టీలను కలుపుకుని పోవాలని బిజెపి యోచిస్తోంది. విజయ్ పార్టీతో జతకడితే డిఎంకెకు కూడా చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# తెలంగాణ గొంతుకకాదు

## గొంతు కోసిన పార్టీ బిఆర్ఎస్.. 25 ఏల్లుకాని పార్టీ రజతోత్సవం ఎలా చేస్తుంది

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల



**రంగారెడ్డి, ఏప్రిల్ 21:** తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్ అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అర్జెరట్‌గా సీఎం ఎందుకు అవ్వాలో కేటీఆర్ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ వద్దనే కదా ప్రజలు ఇంటికి పంపిందని, ప్రభుత్వం మీద విష ప్రచారం ఎందుకు? అని ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన రైతు సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తుపాకీ రాముడు, అగ్గిపెట్టె- హరీష్, లిక్కర్ కవిత తప్పితే.. పార్టీ పెట్టినప్పుడు ఉన్నోళ్లు ఇప్పుడు ఎవరు ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకే రాని కేసీఆర్‌ను మరలా సీఎం చేయాలా?, పదేళ్లు అధికారంలో ఉండి సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేదు అని ఎంపీ చామల ప్రశ్నించారు. రజతోత్సవం ఏ పార్టీదో కేటీఆర్ చెప్పాలి. టీఆర్ఎస్ పార్టీనే లేదు, బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు కాలేదు. కేసీఆర్ అర్జెరట్‌గా సీఎం ఎందుకు అవ్వాలో కేటీఆర్ చెప్పాలి. అర్జెరట్‌గా వచ్చి ఏం చేస్తాడు.. పదేళ్లు 7 వేల కోట్లు- అప్పులు చేశారు. మీరు వద్దనే కదా ప్రజలు ఇంటికి పంపింది, ప్రభుత్వం మీద విష ప్రచారం ఎందుకని మండిపడ్డారు. తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్. తుపాకీ రాముడు, అగ్గిపెట్టె- హరీష్, లిక్కర్ కవిత తప్పితే.. పార్టీ పెట్టినప్పుడు ఉన్నోళ్లు ఇప్పుడు ఎవరు ఉన్నారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి.. కోట్లు- ఖర్చు చేస్తున్నారు బీఆర్ఎస్ వాళ్లు, బీఆర్ఎస్ వాళ్ల డబ్బులు ఇంటింటికి రావాలి, ప్రజలు వసూలు చేయండి' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. దళితున్ని సీఎం చేస్తా అని మోసం చేసినందుకు కేసీఆర్ సీఎం అవ్వాలా?, మూడు ఎకరాలు ఇస్తా అని మోసం చేసినందుకు సీఎంను చేయాలా?, కాళేశ్వరం పేరుతో దోచుకున్నదుకా?, ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకే రాని కేసీఆర్‌ను మరలా సీఎం చేయాలా?. కేసీఆర్ మంచి అడ్మినిస్ట్రేటర్ అయితే తెలంగాణ అప్పుల పాలు ఎట్లా అయ్యేది. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బదనం చేయడం తప్పితే ఏముంది? మీరు చేసేది. కాళేశ్వరం పేరుతో దక్షిణ తెలంగాణని ఎందుకు పక్కన పెట్టారు. కేసీఆర్ బాపు కాదు. రజతోత్సవంలో ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ దోచుకున్నది అందరికీ తెలుసు. కేసీఆర్..రజతోత్సవంలో బీసీని అధ్యక్షుని చేస్తారని సమాచారం ఉంది. మేము ఆహ్వానిస్తున్నాం. కాంగ్రెస్ చేసిన కులగణన వల్ల బీఆర్ఎస్ పార్టీకి బీసీ అధ్యక్షుని ఆలోచన వచ్చిందని ఎంపీ చామల రైతు మహోత్సవం కార్యక్రమంలో చెప్పారు.

## భూభారతితో రైతుల సమస్యలకు పరిష్కారం

### దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్,ఏప్రిల్21 :** రైతుల సమస్యలు సులభంగా పరిష్కరించే విధంగా తీసుకు వచ్చిన గొప్ప చట్టం భూ భారతి ఆర్వోఆర్ చట్టమని దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండలం సంత బజార్‌ల, మూసాపేట మండలం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో భూ భారతి కొత్త చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాత చట్టాల వల్ల రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. నిపుణులు, మేధావులతో చర్చించి 12 రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి ఆ చట్టాల్లో ఉన్న మంచిని తీసుకొని భూభారతి చట్టాన్ని రూపొందించిందని వెల్లడించారు. భూ భారతి చట్టంలో ఉన్న నిబంధనలను వివరించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యం ను కూడా కొనుగోలు చేస్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ఈ నెల 17 నుండి 29 వరకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు- తెలిపారు , జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తుల్లో 100 లో 80 మంది భూ సమస్యలతో వస్తున్నారని వెల్లడించారు. సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, నియోజకవర్గం ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి శంకరాచారి ,తహశీల్దార్లు రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



పెద్దమందడి ఏప్రిల్ 21 తీన్మార్ న్యూస్ : పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన మిద్దెగొల్ల సాయమ్మ ఆదివారం వడదెబ్బతో మృతి చెందింది. గ్రామ మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు సోమవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు అర్పించారు. స్థానిక తహసిల్దార్ సరస్వతి గారితో మాట్లాడి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు బాలరాజు, మల్లేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే పరమావధిగా కె.సి.ఆర్ పాలన

### లక్ష ఎకరాలకు సాగు నీళ్ళు తెచ్చిన ఘనత నిరంజన్ రెడ్డిది.




పెద్దమందడి ఏప్రిల్ 21 తీన్మార్ న్యూస్: వనపర్తి మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్. సోమవారం నాడు మండలములో రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ,అంకూర్,చినగుంటపల్లి,వెంకటాపూర్,తదిర గ్రామాలలో వాకిటి శ్రీధర్ పర్యటించి శ్రేణులను సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ ఏం.ఎల్.ఏ,ఎం.పి ఇతర కాంగ్రెసు ప్రజాప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కుట్రలు,కుతంత్రాలు, దుష్ప్రచారలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం సంక్షేమ పథకాలైన 7500(సీజన్)కు రైతు భరోసా,2లక్షల రుణ మాఫీ, రైతు భీమా,మహిళలకు 2500,తులం బంగారం,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థినులకు స్కూటీలు,ఆసరా పింఛన్లు 4000ఇస్తామని మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు వెల్లువల తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో వాకిటి శ్రీధర్ స్వయంగా రజతోత్సవ సన్నాహక సమావేశం పోస్టర్స్ గోడలపై అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం,రవిప్రకాష్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల. రాము,శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభానికి మోక్షం ఎప్పుడు




వనపర్తి, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తక్షణమే ప్రారంభించి స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు త్రాగునీటి సమస్యను తీర్చేందుకు తక్షణమే ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. అసలే వేసవికాలం ఎండలు విపరీతంగా ఉండడంతో త్రాగునీటి సమస్యను రూరల్ పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తక్షణమే ప్రారంభించి త్రాగునీటి సమస్యను ప్రజల దాహాన్ని తీర్చాలని పలువురు ప్రజలు వాపోతున్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సిడిసి మాజీ చైర్మన్



పాలమూరు, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, బాలు నాయక్, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 21వ తేదీ (సోమవారం)న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ దృష్ట్యా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కావున జిల్లాకు చెందిన ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటనలో వెల్లడించారు.

# గిల్, సుదర్శన్ విజృంభణ
# జీటీ గెలుపు జోరు..

## కోల్‌కతాపై ఘన విజయం
## గుజరాత్ బౌలర్ల సమిష్టి ప్రదర్శన

కోల్‌కతా: ఐపీఎల్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతున్నది. ఒక మ్యాచ్ గెలుస్తూ, మరో మ్యాచ్‌లో ఓడుతున్న కోల్‌కతా మళ్లీ అదే పంథాను అనుసరించింది. సొంత ఇలాఖాలో కోల్‌కతాకు మరోమారు చుక్కెదురైంది. సోమవారం ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన పోరులో గుజరాత్ టైటాన్స్(జీటీ) 39 పరుగుల తేడాతో కోల్‌కతాపై ఘన విజయం సాధించింది. తొలుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 90, 10ఫోర్లు, 3సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీకి తోడు సాయి సుదర్శన్(36 బంతుల్లో 52, 6ఫోర్లు, సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 20 ఓవర్లలో 198/3 స్కోరు చేసింది. వీరిద్దరు తొలి వికెట్‌కు 114 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

అరోరా, రానా, రస్సెల్ ఒక్కో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో కోల్‌కతా 20 ఓవర్లలో 159/8 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(50) అర్ధసెంచరీ మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ రెండేసి వికెట్లతో కోల్‌కతా పతనంలో కీలకమయ్యారు. గిల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**గిల్, సుదర్శన్ ధనాధన్:**

టాస్ గెలిచిన కోల్‌కతా కెప్టెన్ రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను తీసుకున్న నిర్ణయం తప్పని తెలుసుకోవడానికి రహానేకు పెద్దగా సమయం పట్టలేదు. బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తున్న పిచ్‌పై గుజరాత్ ఓపెనర్లు గిల్, సుదర్శన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. కోల్‌కతా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఈ ద్వయం బౌండరీలతో విజృంభించారు. ఆరోరా మూడో ఓవర్‌లో సుదర్శన్ రెండు ఫోర్లతో చెలరేగగా, మరోవైపు తానేం తక్కువ కాదన్నట్లు గిల్ కూడా చెలరేగాడు.

రానాను లక్ష్యంగా చేసుకుంటూ ఐదో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తీసుకొచ్చాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి గుజరాత్ వికెట్ కోల్పోకుండా 45 పరుగులు చేసింది. ఎక్కడా జోరు తగ్గించని గిల్..అలీ వేసిన 7వ ఓవర్‌లో వరుసగా 6,4, 4 బాదడంతో 17 పరుగులు వచ్చి చేరాయి. బౌలింగ్ మార్పుగా వచ్చిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని గిల్, సుదర్శన్ విడిచిపెట్టలేదు. ఈ క్రమంలో ఇద్దరు పోటాపోటీగా పరుగులు సాధించే ప్రయత్నం చేశారు.

బంతి తేడాతో గిల్, సుదర్శన్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నారు. ఇన్నింగ్స్ దూసుకెళుతున్న తరుణంలో సుదర్శన్‌ను రస్సెల్ ఔట్ చేసి కోల్‌కతాకు బ్రేక్ ఇచ్చాడు. దీంతో తొలి వికెట్‌కు 114 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌నకు బ్రేక్‌పడింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బట్లర్(41 నాటౌట్)..గిల్‌కు జతకలిశాడు. బట్లర్‌ను అండగా చేసుకుంటూ గిల్ మరింత చెలరేగాడు. దీంతో గుజరాత్ ఇన్నింగ్స్ ఊపందుకుంది. 18వ ఓవర్‌లో గిల్ ఔట్ కావడం, ఆ వెంటనే రాహుల్ తెవాటియా(0)కూడా పెవిలియన్ చేరారు. ఆఖర్లో బట్లర్, షార-ుఖ్‌ఖాన్(11 నాటౌట్) బ్యాట్లు ఝులిపించడంలో విఫలం కావడంతో ఆఖరి 5 ఓవర్లలో గుజరాత్ 59 పరుగులకే పరిమితమైంది.




**కోల్‌కతా ఢమాల్:**

నిర్దేశిత లక్ష్యఛేదనలో కోల్‌కతా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న వికెట్‌కీపర్, బ్యాటర్ గుర్బాజ్( 1) ఘోరంగా విఫలం కాగా, నరైన్ (17), వెంకటేశ్ (14), రింకూసింగ్ (17), రస్సెల్ (21), రమణ్‌దీప్‌సింగ్(1), అలీ(0) తీవ్రంగా నిరాశపరిచారు. చెత్త షాట్లకు పోయిన కోల్‌కతా బ్యాటర్లు మూ ల్యం చెల్లించుకున్నారు. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంతో సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరుగుతూ పోయింది. ఇదే అదనుగా గుజరాత్ బౌలర్లు ఒత్తిడి పెంచడంతో కోల్‌కతా బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. ఆఖర్లో రఘువంశీ(27 నాటౌట్) ఒంటరి పోరాటం జట్టును గెలిపించలేకపోయింది.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 198/3(గిల్ 90, సుదర్శన్ 52, రస్సెల్ 1/13, అరోరా 1/44), కోల్‌కతా: 20 ఓవర్లలో 159/8(రహానే 55, రఘువంశీ 27 నాటౌ, ప్రసిద్ధ్ 2/25, రషీద్ 2/25)

# శాంసన్‌కు గాయం

జైపూర్: ఐపీఎల్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న రాజస్థాన్ రాయల్స్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. రెగ్యులర్ కెప్టెన్ సంజూ శాంసన్ మళ్లీ గాయపడ్డాడు. ఢిల్లీతో మ్యాచ్ సందర్భంగా పక్కటెముకల నొప్పితో ఇబ్బందిపడ్డ శాంసన్ ఇంకా పూర్తిగా కోలుకోలేదు.

సొంత ఇలాఖాలో లక్నోతో మ్యాచ్‌కు దూరమైన శాంసన్ గురువారం ఆర్‌సీబీతో మ్యాచ్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని రాజస్థాన్ ఫ్రాంచైజీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే శాంసన్ కోలుకుని జట్టులోకి తిరిగి ఎప్పుడు వస్తాడన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.




# సిమ్రన్‌ప్రీత్‌కు రజతం
## ఐఎస్‌ఎస్‌ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్

లిమా (పెరూ): ప్రతిష్ఠాత్మక ఐఎస్‌ఎస్‌ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత యువ షూటర్ సిమ్రన్‌ప్రీత్ కౌర్ రజత పతకంతో మెరిసింది. సోమవారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ ఫైనల్లో సిమ్రన్‌ప్రీత్ కౌర్ 33 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. సున్ యుజి (34, చైనా), యావో జియాన్‌జున్ (29, చైనా) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.



ఇదే విభాగంలో పోటీపడ్డ మను భాకర్ (22), ఇషాసింగ్ (17) వరుసగా నాలుగు, ఆరు స్థానాల్లో నిలిచి నిరాశపరిచారు. మరోవైపు 10మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్‌ఈవెంట్‌లో రుద్రాంక్ష్, ఆర్య జోడీ రజతం ఖాతాలో వేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో భారత ద్వయం 11-17తో నార్వే జోడీ చేతిలో ఓటమిపాలైంది.

# టాప్ గ్రేడ్‌లో 'రోకో'




## శ్రేయాస్, ఇషాన్‌కు మళ్లీ కాంట్రాక్టు
## గ్రేడ్-ఏలోనే సిరాజ్ కొత్తగా
## నితీశ్ సహా ఐదుగురికి చోటు
## బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులు ఖరారు

న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) వార్షిక కాంట్రాక్టులను ఖరారు చేసింది. మొత్తం 34 మంది క్రికెటర్లతో సోమవారం జాబితాను విడుదల చేసింది. అక్టోబర్ 1, 2024 నుంచి సెప్టెంబర్ 30, 2025 వరకు గాను బోర్డు క్రికెటర్లను ఎంపిక చేసింది. టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్లు 'రోకో' జోడీగా పిలుచుకునే రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ టాప్‌గ్రేడ్ అయిన 'ఏం'లో చోటు నిలుపుకున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ..వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో వీరిద్దరితో పాటు బుమ్రా, జడేజా అత్యధికంగా 7 కోట్ల వేతనం అందుకోనున్నారు. దేశవాళీ క్రికెట్ ఆడలేదన్న కారణంతో బోర్డు ఆగ్రహానికి గురైన శ్రేయాస్ అయ్యర్, ఇషాన్‌కిషన్ తిరిగి కాంట్రాక్టులు దక్కించుకున్నారు.

హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్ గ్రేడ్-ఏలో చోటు నిలబెట్టుకున్నాడు. తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్న ఏపీ క్రికెటర్ నితీశ్‌కుమార్‌రెడ్డి, హర్షిత్ రానా సహా ఐదుగురికి కొత్తగా కాంట్రాక్టు దక్కింది. వార్షిక కాంట్రాక్టుల్లో ఏం గ్రేడ్ క్రికెటర్లకు ఏడాదికి రూ. 7 కోట్లు, ఏ విభాగానికి రూ. 5 కోట్లు, బీ, సీ కేటగిరీల్లో వరుసగా రూ. 3 కోట్లు, కోటి రూపాయలు దక్కనున్నాయి.

ఐపీఎల్‌లో తమ తమ ఫ్రాంచైజీల తరఫున అర్ధసెంచరీలతో రాణించిన మరుసటి రోజే విరాట్, రోహిత్ టాప్ గ్రేడ్‌లో చోటు నిలుపుకున్నారు. అయితే రానున్న ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ ఆధారంగా రోహిత్‌శర్మ కెప్టెన్సీపై స్పష్టత రానుంది. రోహిత్ కెప్టెన్‌గా కొనసాగుతాడా లేదా అన్నది చీఫ్ కోచ్ గౌతం గంభీర్ నిర్ణయంపై ఆధారపడనుంది. ఇదిలా ఉంటే సీనియర్ ఆల్‌రౌండర్ శార్దుల్ ఠాకూర్‌తో పాటు అవేశ్‌ఖాన్, కేఎస్ భరత్, జితేశ్‌శర్మను బీసీసీఐ కాంట్రాక్టు జాబితా నుంచి తప్పించింది.

# కర్నాటకలో ప్రత్యక్షమైన ఎన్టీఆర్

## ప్రశాంత్ నీల్ సినిమా కోసం వచ్చినట్లు సమాచారం



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత వచ్చిన దేవర చిత్రంతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. దేవర తర్వాత ఎన్టీఆర్ ఏ హీరోతో సినిమా చేయనున్నాడు, షూటింగ్ ఎప్పుడు మొదలు పెడతాడు, ఎప్పుడు పూర్తి చేస్తాడు అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. ఇప్పుడు అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు యంగ్ -టైగర్ ఏప్రిల్ 22 నుంచి కర్ణాటకలో జరగనున్న షూటింగ్ లో పాల్గొననున్నాడు. ఎన్టీఆర్ హైదరాబాద్ ను వదిలి కర్ణాటకకు వెళ్లాడు. ర్ణాటక వెళ్తూ ఎయిర్‌పోర్టులో తన నిర్మాతలతో మాట్లాడుతూ కనిపించాడు. ఆ సమయంలో ఎన్టీఆర్‌ని తమ కెమెరాలలో బంధించారు. ఎన్టీఆర్ లుక్ అయితే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడు లేనంత సన్నగా, స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. జాకెట్ లాంటి షర్ట్, కళ్లకు అద్దాలు పెట్టు-కుని తన లుక్‌తో ఆకట్టుకున్నాడు ఎన్టీఆర్. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమాలో ఎన్టీఆర్‌ను నీల్ చాలా కొత్తగా ప్రెజెంట్ చేయాలని చూస్తున్నట్టు- తెలుస్తోంది. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా ఆడియన్స్ కు నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని చిత్ర యూనిట్ చెప్తోంది. ఇటీ-వల ఈ హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ చిత్రీకరణ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ-లో మొదలైంది. ఈ క్రేజీ మూవీ సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు అడుగు పెడతాడా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఆ సమయం వచ్చేసింది. ఎన్టీఆర్ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ.. మారణహోమానికి ముందు ప్రశాంతత.. అంటూ ఎన్టీఆర్ షూటింగ్ కోసం స్టార్ట్ అయిన వీడియోను షేర్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లలో నవీన్ యెర్నేని, రవిశంకర్, నందమూరి కళ్యాణ్ రామ్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ యూనిక్ మాస్ విజన్‌తో ఎన్టీఆర్‌ను సరికొత్త మాస్ అవతార్‌లో చూపించబోతున్నారు. ఇది సినీ ఇండస్ట్రీలో సరికొత్త మైలురాయిని సృష్టించనుందని అంటున్నారు.

# పిల్లల కోసమే నటనకు దూరంగా ఉన్నా..

## *అలనాటి నటి రంభ మనసులో మాట*



అలనాటి హీరోయిన నటి రంభ సినిమాలకు దూరమై 15 ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. పిల్లల కోసం ఇంతకాలం పరిశ్రమకు దూరంగా ఉండాల్సి వచ్చిందని అన్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు- తెలిపారు. నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళ్లు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించానని వివరించారు. మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీవల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు నాలో భయాన్ని పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు. ఇటీవల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నానని నటిరంభ వివరించారు.



# రామ్ తో భాగ్యశ్రీ.. రింగ్ కామెంట్ తో క్లారిటీ!

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే రిలేషన్ లో ఉన్నట్టు కొద్ది రోజులుగా రూమర్స్ చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరూ ఓ మూవీ చేస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఇద్దరూ.. తమ సోషల్ మీడియా అకౌంట్స్ లో వేర్వేరుగా ఫోటోలు షేర్ చేసుకున్నారు. కానీ రెండు ఫోటోల్లో బ్యాక్ గ్రౌండ్ ఒకేలా ఉ ఒడడంతో కొందరు అతిగా కామెంట్స్ పెట్టారు. అయితే షూటింగ్ జరుగుతున్న సమయంలో హీరోహీరోయిన్లు.. ఒకే హొటల్ లో స్టే చేయడం కామన్. హొటల్ కాబట్టి రూమ్స్ ఒకేలా ఉంటాయి. అందుకే రామ్, భాగ్యశ్రీ పిక్స్ లో బ్యాక్ గ్రౌండ్ ఒకేలా ఉంది. దానికే డేటింగ్ అంటూ రూమర్స్ స్ప్రెడ్ చేశారు. అదే సమయంలో మరో నెటిజన్ భాగ్యశ్రీ పిక్ కు.. మీ హ్యాండ్ కు ఉన్న రింగ్ ఎవరు తొడిగారని క్వశ్చన్ చేశాడు. దీంతో భాగ్యశ్రీ సరైన విధంగా రెస్పాండ్ అయింది. ఆ రింగ్ తానే కొనుకున్నానని తెలిపింది. దీంతో తాను ఎవరితో రిలేషన్ లో లేనని పరోక్షంగా క్లారిటీ ఇచ్చింది. అలా రామ్ తో డేటింగ్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలకు చెక్ పెట్టింది అమ్మడు. ప్రస్తుతం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో మంచి హిట్ అందుకున్న పి. మహేష్ బాబు దర్శకత్వంలో రామ్, భాగ్యశ్రీ సినిమా చేస్తున్నారు. అందులో రామ్ సాగర్ గా.. భాగ్యశ్రీ మహాలక్ష్మిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే వారి ఫస్ట్ లుక్స్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. మూవీపై పాజిటివ్ బజ్ కూడా క్రియేట్ అయింది.



# ఏంటి సమంతలో ఈ టాలెంట్ కూడా ఉందా..?

సౌత్ స్టార్ హీరోయిన్ గా సమంత మొన్నటిదాకా టాప్ ప్లేస్ లో ఉన్నది. ఐతే ఆమె లైఫ్ లో జరిగిన కొన్ని విషయాల వల్ల అటు పర్సనల్ లైఫ్ ఇటు ప్రొఫెషనల్ లైఫ్ రెండిటిలో చాలా డిస్టర్బ్ అయ్యింది. ఐతే మళ్లీ తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు తిరిగి ప్రయత్నిస్తుంది సమంత. ఈ క్రమంలో బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లు చేస్తూ వస్తుంది. ఐతే సమంత కొత్తగా ప్రొడక్షన్ లోకి దిగింది. ట్రాలాలా బ్యానర్ లో శుభం అనే సినిమా మొదలు పెట్టింది. కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేస్తూ సమంత చేస్తున్న ఈ ప్రయత్నం వర్క్ అవుట్ అవుతుందా లేదా అన్నది చూడాలి. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన శుభం సినిమా కంప్లీట్ ఎంటర్టైనర్ గా రాబోతుంది. ఐతే సినిమా రైటింగ్ లో కూడా సమంత హ్యాండ్ ఉన్నట్టు తెలుస్తుంది. నటిగా ఇన్నేళ్ల అనుభవం ఉన్న ఆమె ఒక కథను ఎలా తీస్తే ప్రేక్షకుల మెప్పు పొందే ఛాన్స్ ఉంటుంది. ఇక తన ప్రొడక్షన్ లో సినిమా కాబట్టి స్క్రిప్ట్ విషయంలో తనకు తోచిన సలహాలు కూడా ఇచ్చిందట అమ్మడు. ఐతే సమంత కథలో ఇన్వాల్వ్ అవ్వడం గురించి తెలుసుకున్న ఆమె ఫ్యాన్స్ అమ్మడిలో ఈ టాలెంట్ కూడా ఉందా అని ఆశ్చర్యపోతున్నారు. ఐతే సొంత బ్యానర్ లో సినిమా కాబట్టి మొదటి సినిమా సక్సెస్ చేసుకునే క్రమంలో సమంత తనలో ఉన్న అన్ని టాలెంట్ లను బయటకు తీసిందని తెలుస్తుంది.

## అవమానంతో అద్దానికి దూరంగా ఆరు నెలలు!

బాలీవుడ్ నటి విద్యాబాలన్ కాస్టింగ్ కౌచ్ పై గతంలో ఎంతో ఓపెన్ గా మాట్లాడింది. ఇండస్ట్రీలో అవకాశం పేరుతో లైంగికంగా ఎలాంటి వేధింపులు ఎదు-ర్కోవాల్సి ఉంటుందన్నది చెప్పిన సందర్భాలెన్నో. లైంగిక వేధింపుల నుంచి తానెలా తప్పించుకుందో చెప్పింది. అలాంటి వాళ్ల విషయంలో ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నది కొత్తగా ఇండస్ట్రీకి వచ్చే యువతకు సూచించింది. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి కాస్టింగ్ కౌచ్ పై గళం విప్పింది. %-%ఓ సినిమా నిర్మాత నాతో దారుణంగా ప్రవర్తించాడు. నేరుగా నా దగ్గరకు వచ్చి అసభ్యంగా పిలిచాడు. ఆ అవమానం తర్వాత ఆరు నెలలు పాటు అద్దంలో ముఖం చూసుకోవడం మానేసాను. ఆ మాటల తర్వాత నాపై నేను నమ్మకం కూడా కోల్పోయాను. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. అదే సమయంలో బాడీ షేమింగ్ చేసేవారు. మలయాళంలో నటించే అవకాశం వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభానికి ముందే ఆగిపోయింది. అప్పుడు నన్నతంతా దురదృష్టవంతురాలన్నారు. సినిమా ఏదో కారణంతో ఆగిపోతే అంతా నన్నే ఆడిపో సుకున్నారు. నా కారణంగా నిలిచిపోయిందన్నట్లు ప్రచారం చేసారు. ఇలాంటివి నా జీవితంలో చాలా ఉన్నాయని%-% వాపోయింది. బాలీవుడ్ పై కాస్టింగ్ కౌచ్ అరోపణలు కొత్తేం కాదు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్లు పరిశ్రమపై ఆరోపణలు చేసారు. ఐశ్వర్యారాయ్, దీపికా పదుకోణే నుంచి చాలా మంది యువ భామలు తమ అనుభవాల్ని చెప్పుకొచ్చారు. విద్యాబాలన్ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి నెలలు గడుస్తుంది. గత ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. కానీ కొత్త ఏడాది లో మాత్రం %-%డర్టీ భామ%-% ఒక్క అనౌన్స్ మెంట్ కూడా చేయలేదు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463